





కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం రూరల్ కమిటీ పిలుపుమేరకు ముత్తుకూరు గేట్ సెంటర్‌లో స్థానిక కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సెంటర్ లో కరపత్రాలను విస్తతంగా పంపిణీ చేశారు. జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కాయంబు శ్రీనివాసులు,పెంచలయ్య మాట్లాడుతూ సమ్మెలో సిఐటియు అనుబంధ రంగ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు, పలు రంగాల కార్మికులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యకు అడ్డంకులు..!

- తెలుగు మీడియంకు మంగళం
- జిఒఎంఎస్ 19,20,21 ఫలితం
- జగన్‌ది ఒక దారి, బాబుది మరోదారి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జిఒఎంఎస్ 19,20,21 ఫలితంగా ప్రభుత్వ విద్య మిద్యగా మారుతోంది. తెలుగు మీడియంకు పూర్తిగా మంగళం పాడనున్నారు. గతం ప్రభుత్వం ఆరు బడుల విధానం తీసుకొస్తే, ప్రస్తుత ప్రభుత్వం 9 బడుల విధానం ముందుకు తెచ్చింది. ప్రభుత్వ పాఠశాలలను తగ్గించుకోవడం, టీచర్ పోస్టుల్లో కోత విధించడం, తెలుగు మీడియా లేకుండా చేయడం జరుగుతుంది. కొత్త జిఒతో ఉపాధ్యాయుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.గత ప్రభుత్వం జిఒ 117 తీసుకొచ్చింది. దీనిపై అప్పట్లో ఉపాధ్యాయులు సంఘాలు వ్యతిరేకించాయి. ఇప్పుడు ఒక్కసారిగా మూడు జిఒలు తీసుకొచ్చి అంతకు మంచి ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వాలు ప్రభుత్వ విధ్యకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. గత ప్రభుత్వం జిఒ నెంబర్ 117 తీసుకొచ్చి ఆరు బడుల విధానం తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వం తాజాగా జిఒ ఎంఎస్ 19,20,21 పేరుతో మూడు జిఒలు తెచ్చింది. దీని ద్వారా తొమ్మిది బడుల విధానం ముందుకు తెచ్చింది. ఈ విధానం వల్ల జిల్లాలో అనేక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుత జిఒ కారణంగా ప్రాథమిక పాఠశాలను ఫౌండేషన్‌స్కూళు ్లగా మారనున్నాయి. ఈ విధానం కారణంగా జిల్లాలో అనేక మార్పులు రానున్నాయి. తెలుగు మీడియం పూర్తిగా తీసేసి, ఇంగిష్ చేర్చనున్నారు. ఇది ఎల్‌కెజి నుంచి అమలుచేయనున్నారు. ఈ విధానం కారణంగా సుమారు 444స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మిగులదల వచ్చాయి. జిల్లాలో మోడల్ ప్రాథమిక పాఠశాలలు 594 గుర్తించారు. ఇందులో 1-5 తరగతి వరకు ఒక పిఎస్ హెచ్‌ఎం. ముగ్గురు, లేదా నలుగురు ఎస్‌జిటిలు ఉంటారు. 59 లోపు విద్యార్థులుంటే ఒక పిఎస్ హెచ్‌ఎం, ముగ్గరు ఎస్‌జిటిలుంటారు. 60 పైన విధ్యార్థులుంటే ఒక పిఎస్ హెచ్‌ఎం. 4 ఎస్‌జిటిలుంటారు. పిఎస్‌హెచ్‌ఎంలు స్కూల్ అసిస్టెంట్ స్థాయిలో ఉంటారు. ప్రాథమిక స్కూల్ హెడ్ మాస్టర్లు 70 నుంచి 80 మంది జిల్లాలో ఉన్నారు. 594లో 80 పోస్టులు వారికి కేటాయించారు. 510 మందికి స్కూల్ అసిస్టెంట్‌లకు కేటాయించనున్నారు. పేరుకే హెడ్ మాస్టర్ అయినప్పటికీ వారికి



ప్రత్యేకమైన అలవెన్స్‌లు ఏమీ ఉండవు. నెలకు కేవలం రూ.150 మాత్రమే ఇస్తారు. సింగిల్ టీచర్‌కు రూ.100 ప్రభుత్వం ఇస్తుంది. ఖాళీగాఉన్న స్కూల్ అసిస్టెంట్స్‌ను భర్తీ చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా ప్రభుత్వ పాఠశాలలు 3221 స్కూళ్లు ఉన్నాయి. ఇందులో ఉన్నత పాఠశాలలు 288, బిపిఎస్ 74, ఎంపిఎస్ 31 వరకు ఉన్నాయి. మోడల్ స్కూల్స్ 594, బేసిక్ స్కూల్స్ 1187 ఉన్నారు. ఫౌండేషన్ స్కూల్ 968 ఉన్నాయి. 1902 స్కూల్ హెచ్‌ఒడి తన వద్ద పెట్టుకున్నారని, అవసరమైతే సర్దుబాటు చేస్తామని చెబుతున్నారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. మండలానికి రెండు,మూడు క్లస్టర్లు పెట్టారు. ఎక్కడైనా ఉపాధ్యాయులు అవసరమైతే అక్కడకు పంపుతారు. స్కూల్ అసిస్టెంట్‌లను తీసుకొచ్చి పిఎస్‌హెచ్‌ఎంగా వేయడం పట్ల ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో ఉంటే ఆయా సబ్జెక్టు చెప్పడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి అలా కాకుండా కొత్త విధానం వల్ల సబ్జెక్టు కలిగిన ఉపాధ్యాయుల స్థాయి దిగజార్చుతున్నారని తెలుస్తోంది. ఎస్‌జిటిలకు ప్రమోషన్ ఇచ్చి అక్కడే ఉపయోగించుకోవాలని, అలా కాకుండా స్కూల్ అసిస్టెంట్‌ను వేయడం వల్ల నష్టం జరుగుతుందని ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి. కొత్త విధానం వల్ల 21 మంది విద్యార్థులు దాటితే ఇద్దరు ఉపాధ్యాయులు, 20 లోపు ఉంటే ఒక్కరు, 21- 60 మంది విద్యార్థులుంటే ఇద్దరు ఉంటారు. జిల్లాలో 37 యుపి స్కూల్ ఉన్నత పాఠశాలలుగా మార్పుచేశారు. 79 స్కూల్ అలాగే కొనసాగుతున్నాయి. మిగిలిన స్కూల్ మోడల్, ఇపిఎస్‌లుగా మార్పు చేశారు. కేవలం 1-5 వరకు మాత్రమే ఉంటాయి. ఇక్కడ 6,7,9 తరగతులు తొలగించారు. ప్రస్తుత విధానం కారణంగా తెలుగు మీడియం పూర్తిగా తొలగించనున్నారు. 53 మంది వరకు ఒకే సెక్షన్ పెట్టారు. ఈ విధానం కొంత ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. జగన్ ప్రభుత్వం హ యంలో కోర్టుకు వెళితే తెలుగు , ఇంగ్లీష్ పెడుతు న్నామని ప్రకటించారు. ఇప్పటి ప్రభుత్వం తెలుగు తీసేసి ఇంగ్లీష్ పెట్టనున్నారు. ఒకటో తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియం ఉండనుంది. ఈ విధానం వల్ల టీచర్ పోస్టులు తగ్గనున్నాయి.

టిడ్కో ఇళ్లు పేదలకు పంపిణీ చేయండి

స్మార్ట్ మీటర్ల పై సోమిరెడ్డి సమాధానం చెప్పాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద ప్రజల కోసం టిడిపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిడ్కో ఇళ్లు పేదల కోసం నిర్మించారని, అనేక మంది అప్పులు చేసి, బ్యాంక్‌ల నుంచి అప్పుతీసుకొని ప్రభుత్వానికి చెల్లించారన్నారు. పదేళ్ల నుండి ఈ ఇళ్లు ఇవ్వడానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఈ ఇళ్లను పక్కన పెట్టిందన్నారు. ఈ కారణంగా పేదలు అప్పులకు వడ్డీలు కడుతూ, మరో వైపు బ్యాంకర్లు బెదిరింపులుచేస్తున్నారన్నారు. ఇప్పటికే కొందరికి ఇళ్లు ఇచ్చారని, అనేక ఇళ్లు శిథిలమైపోతున్నాయన్నారు. వెంటనే పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు విషయంలో ప్రభుత్వం దూకుడుగా ఉందని, గత ప్రభుత్వం దీనిని చేయడానికి ముందుకొచ్చినప్పుడు ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోరాటం చేసి, కోర్టులో కేసు వేశారని, అప్పుడు లోకేష్ మీటర్లు పగలగొట్టాలని పిలుపునిచ్చారన్నారు. ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. సోమిరెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ప్రజలు స్మార్ట్ మీటర్లను అడ్డుకోవాలని, తమ ఇంటికి మీటర్ పెట్టొద్దని ప్రతి ఇంటి ముందూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షులు ట్రంప్ చెప్పినట్లు నడుచుకుని, దేశ ప్రతిష్ట దెబ్బతీశారని, మోడీ తన వైఫల్యాల నుంచి బయటపడడానికి బిజెపి తిరంగ యాత్ర అంటూ కొత్త నాటకానికి తెరలేపిందన్నారు. వాస్తవంగా ఇది దేశ సమస్య అన్నారు. ఉగ్రవాదం దేశాన్ని పట్టిపీడిస్తుందన్నారు. ఇందులో దేశ ప్రజలందరినీ ఐక్యం చేయాలని, అందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావాలన్నారు. అన్ని పార్టీలను కలుపుకుపోవాలన్నారు. అందుకు భిన్నంగా బిజెపి తన రాజకీయ ప్రయోజనాల కోసం బీహార్ ఎన్నికలు, పార్టీ బలం పెంచుకోడానికి తప్పుడు పద్ధతుల్లో వ్యవహరించిందని విమర్శించారు. అపరేషన్ సింధూరం ప్రయోజనం పూర్తిగా దెబ్బతిందన్నారు. ఉగ్రవాదం నిర్మూలించడం దారితప్పి, యుద్దోన్మాదం విపరీతంగా రెచ్చగొట్టి, బడాయి కబుర్లుచెప్పిందన్నారు. అమెరికా అధ్యక్షులు కాల్పుల విరమణ ప్రకటించారని, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వం చేస్తామని ముందుకొచ్చారన్నారు. మన ప్రభుత్వ మూడు రోజులు తర్వాత అమెరికాకు సంబంధం లేదని చెప్పారని, పాకిస్తాన్ మనల్నీ కోరిందని చెప్పారన్నారు. దీనిని పాకిస్తాన్ ఖండించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు తానే చేసినట్లు మళ్లీ చెప్పారన్నారు. దేశ ప్రజలకు ఈ విషయం స్పష్టంగా అర్థమైందని, అమెరికా అధ్యక్షుని ఆదేశాలతోనే మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ విషయంలో అలా వ్యవహరించిందన్నారు. ఇది మన సార్వభౌమత్వానికే విఘాతంగా దేశ ప్రజలు గుర్తించారన్నారు. అమెరికా పెత్తనాన్ని ప్రజలు ఏమాత్రమూ అనుమతించరన్నారు. ఎందుకు ట్రంప్ చెప్పినట్లు విన్నారో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి సమాధానం చెప్పకుండా తిరంగ యాత్ర పేరుతో ప్రజలను మభ్యపెట్టలేరన్నారు. మోడీ మీడియా ముందుకొచ్చి వాస్తవ పరిస్థితులు మాట్లాడకుండా రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించారన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారి విషయాలను మాట్లాడలేదన్నారు. కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులున్నారని హోంమంత్రి చెప్పారని, ఎంతమందిని నిర్మూలించారో చెప్పలేదన్నారు. ఉగ్రదాడులు ఇవి కొత్తవి కాదని, మూడేళ్ల క్రితం సర్జికల్ స్ట్రైక్ పేరుతో ఉగ్రవాదులను అంతం చేశామని చెప్పారన్నారు. ఇప్పుడు ఆపరేషన్ సింధూరం పెక్కనపెట్టి కొత్త ఆపరేషన్ ప్రారంభించారన్నారు,. ఉగ్రదాడులను దేశ ప్రజలు తీవ్రంగా ఖండించి ర్యాలీ, శాంతి యాత్రలు చేసి నివాళి అర్పించారన్నారు. కాశ్మీర్ ముస్లిములు దేశం కోసం పనిచేశారన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్, పవన్‌కళ్యాణ్ హిందు, ముస్లిం అంటూ మతవిద్వేషాలు రెచ్చగొట్టడం సరైందికాదన్నారు. ఉగ్రవాదాన్ని బలపరిచేలా బిజెపి. పరివాహం చేస్తున్నారన్నారు. ముస్లిములు పాకిస్తాన్‌కు వెళ్లిపోండని చెప్పడం దేశంలో మతోన్మోదం రెచ్చగొట్టడమేనన్నారు. యాత్రికుల కోసం ముస్లిం ప్రాణాలు అర్పించారని, కాశ్మీర్ ప్రజలు దేశం కోసం పనిచేశారని మోడీ తన ప్రసంగంలో ఎక్కడా చెప్పలేదన్నారు. ప్రభుత్వమే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రచారం చేయొచ్చునని, అలా కాకుండా బిజెపి యాత్రలు చేయడం రాజకీయమేనన్నారు. ఇది తిరంగ యాత్ర కాదని, మోసపూరిత యాత్రగా ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా హిందూ, ముస్లిములతోపాటు దేశ ప్రజలందరినీ ఐక్యం చేయాలన్నారు. యుద్ధంతో ఉగ్రవాద సమస్య పరిష్కారం కాదన్నారు. అప్పుడు కాలేదని, ఇప్పుడు కాదన్నారు. ఉగ్రవాదానికి మూలాలు తొలగించాలన్నారు. ఈ పోరాటంలో పాకిస్తాన్‌ను ఒంటరి చేయడం, దౌత్యపరంగా ఆదుపుచేయడం, ప్రపంచ దేశాలను కూడగట్టి ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేయొచ్చునన్నారు. ఇది చేయకుండా ఉపనాస్యాలతో సమస్య పరిష్కారం కాదని, కాశ్మీర్ ప్రజలను విశ్వాసంలోకి తీసుకుంటేనే ఇది పరిష్కారం అందుతోందన్నారు. అన్ని పార్టీలతో చర్చించాలని, వాస్తవాలు తెలుసుకోడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కాల్పుల విరమణ తరువాత ఒక్క మాట మాట్లాడడం లేదని అంతకు ముందు హిందువుల, రక్షణ అంటూ యాత్రలు చేశారని, ఇప్పుడు ముందుకొచ్చి మతసామరస్యానికి కృషి చేయాలన్నారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

లోకేష్‌ను కలిసిన జెడ్ఎస్

ప్రజాశక్తి -నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన టిడిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు డా.జెడ్. శివ ప్రసాద్ మంగళవారం మధ్యాహ్నం మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని ఉండవల్లి లోని నివాసగృహంలో మర్యాదపూర వ్వకంగా కలిశారు. తనపై నమ్మకం ఉంచి, కార్పొరేషన్ ఛైర్మన్ వచ్చేందుకు సహకరించిన నారా లోకేష్‌కు ఈ సందర్భంగా శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శివప్రసాద్‌కు నారా లోకేష్ శు భాకాంక్షలు తెలిపారు.



లోకేష్‌ను కలిసి డాక్టర్ శివప్రసాద్

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖా గ్రంథాలయంలో బుధవారం వేసవి శిక్షణ తరగతులు కొనసాగాయి. విద్యార్థులతో పుస్తకాలు చదివించారు. గ్రంథ పాలకురాలు పి నాగరాజుని దతిదరులు పాల్గోన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి..

ప్రజాశక్తి-కందుకూరు : వరల్డ్ విజన్ ఇండియా కందుకూరు వారి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐపిఎస్ అధికారి ఉదయ్ కష్ణారెడ్డి పాల్గొన్నారు.టెన్త్ క్లాస్ ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉదయ్ కృష్ణా రెడ్డి పిల్లలు లక్ష్యాలు పెట్టుకుని ముందుకు సాగాలన్నారు. ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లో దాగిఉన్న స్కిల్స్‌ను గుర్తించి తగిన విధంగా వారిని ట్రీట్ చేయాలన్నారు. అప్పుడు తప్పక రాణిస్తారన్నారు. మైబైల్స్‌కు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. టెన్త్ క్లాస్ లో మండలం లో అన్ని గవర్నమెంట్ స్కూల్స్ కంటే ఎక్కువ మార్కులు సాధించిన ఎండ్లూరి అమూల్యని , ఇంటర్మీడియట్ లో ఎక్కువ మార్క్స్ సాధించిన అయేషా గుర్తించి ప్రోత్సాహకంగా బహుమతి అందజేశారు. ఈ సమావేశం లో వరల్డ్ విజన్ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని సన్మానించారు.



క్రీడలతో మానసికోల్లాసం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని కోవూరు రోడ్డు సాయిబాబా గుడి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే టౌన్ బాక్స్ క్రికెట్ ను నిర్వాహకుల ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొనిప్రారం భించారు. డి.ఎస్.పి సి. హెచ్.వి బాల సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ ఇంటూరి మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో చిన్నారులను క్రికెట్ క్రీడాకారులుగా తయారు చేసేందుకు పట్టణ ప్లే టౌన్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించటం అభినందనీయమన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. పట్టణంలో ఇలాంటి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులు డాక్టర్ డి. తిరుమలరావు, జొన్నాదుల శివరామకష్ణ, చిన్ని రాజేష్, పబ్బిశెట్టి సురేష్‌లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు , డి.ఎస్.పి సి. హెచ్ వి బాలసుబ్రమణ్యంని నిర్వాహకులు సన్మానించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కొత్తూరి వెంకట సుధాకర్ రావు, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, పవన్ కుమార్, బలరామకష్ణ, కళ్యాణ్ ఉన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల కేంద్రంల ఉలవపాడులో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పాల్గొని వేణుగోపాల స్వామి వారి కళ్యాణం కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి లకు ఆలయ అధికారులు మేళ, తాళాలతో వేద పండితులు, మంత్రోచ్ఛారణ మధ్య ఘన స్వాగతం పలికారు.



పారిశుధ్య కార్మికులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో కష్టపడి పని చేసే పారిశుధ్య కార్మికులను గుర్తించి డివిజనుకు ఒకరి చొప్పున ప్రతి నెల 3 వ శనివారం జరిగే "స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా" కార్యక్రమంలో స్వచ్ఛ అవార్డు రూపంలో నగదు ప్రోత్సాహకాలను అందజేయాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్య దర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో వసూలు చేసే జరిమానాల నుంచి ప్రోత్సాహకాలను అందజేయాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాబోయే శనివారం నాడు "బీట్ ది హీట్" అంశంలో భాగంగా నగర వ్యాప్తంగా వీలున్న అన్ని ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించనున్నామని కమిషనర్ తెలిపారు.ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, డి.ఈ రహంతు జానీ, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్


పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-నెల్లూరు :గుడ్లూరు మండలం, దప్పళంపాడులో దళితులను సాంఘిక బహిష్కరణకు గురి చేసిన అగ్రవర్ణ పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ, గుడ్లూరు మండల కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఆ కమిటీ నాయకులు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. భవిష్యత్తులో దళితులపై దాడులు, అత్యాచారాలు జరగకుండా ఉండాలంటే, అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు . నేలపాటి రఘురామయ్య ఆలూరు తిరుపాలు, గుడ్లూరు మండల నాయకులు ఎన్ తిరిపాలు ఎస్ చెన్నయ్య, డి బాలకోటయ్య, బి. వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దప్పళంపాడు దళితులకు కెవిపిఎస్ అండగా ఉంటుందన్నారు. గుడ్లూరు మండలం ప్రజాసంఘాల నాయకులు గంటే నపల్లి వెంకటేశ్వర్లు, గుత్తి మల్లికార్జున, కొట్టే వెంకయ్య ధామ కష్ణయ్యలు దప్పళంపాడు దళితులకు సంఘీభావం తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ టిడిపి కార్యాలయంలో లింగసముద్రం మండలం మాలకొండరాయుని పాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు జ్యోతి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. బుధవారం ఉదయం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 65939 రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎంఎల్‌ఎ ఇంటూరి కృతజ్ఞతలు తెలిపారు.



చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

అపోలో ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు :అపోలో స్పెషాలిటీ ఆస్పత్రిలో 5 ఏళ్ల చిన్నారికి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. ఈ మేరకు ఆ వివరాలను గురువారం హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్, న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్, హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు విలేకర్లకు వెల్లడించారు. తిరుపతి జిల్లా, గూడూరు పట్టణానికి చెందిన 5 ఏళ్ల చిన్నారికి రోడ్డు ప్రమాదంలో తలకు గాయాల య్యాయన్నారు. ఇక్కడ అపోలోకు తీసు కొచ్చారన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారిని ఐసియూలో ఉంచి మరుసటి రోజు సీటి స్కాన్ ద్వారా పరీక్షించగా కుడివైపు మెదడులోని ముఖ్య భాగంలో రక్తం గడ్డ కడుతూ ఉండటాన్ని గుర్తించామన్నారు. తక్షణం శస్త్ర చికిత్స నిర్వహించాలని కుటుంబ సభ్యులకు సూచించామన్నారు.వారి అంగీకారంతో అధునాతన పద్ధతుల్లో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. ఇలాంటి రోగికి పుర్రెలో ఎక్కువ భాగం ఎముకను తొలగించి ఆ తరహా ఆపరేషన్లు చేస్తారని, అలా చేస్తే రోగి కోలుకోవడానికి ఎక్కువ రోజులు సమయం పడటమే కాకుండా రక్త స్రావం కూడా అధికంగా ఉంటుందన్నారు. ఇక్కడ అధునాతన వైద్య పరికరాలను ఉండటం వల్ల కీ హోల్ పద్దతి ద్వారా శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. రెండు రోజుల్లోనే పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో బాలికతో పాటూ న్యూరో విభాగం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఆపోలో వైద్యులు

నేడు 339 పనుల ప్రారంభోత్సవాలు

దేశ చరిత్రలోనే తొలిసారి - కోటంరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 339 పనులు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 రోజుల క్రితం స్థానిక ప్రజలతో శంకుస్థాపన చేశామని, ఇచ్చిన మాట ప్రకారం రూ.41 కోట్ల వ్యయంతో అన్ని పనులు పూర్తి చేశామన్నారు. చేపట్టి చెప్పిన మాటకు కట్టుబడి 60 రోజులలో పూర్తి చేసిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నేడు ఉదయం 9 గంటలకు ఒకే సారి 339 అభివృద్ధి పనులు 678 మంది పార్టీ నాయకుల, ఈ 339 అభివృద్ధి పనులు ఆపరేషన్ సింధూర్ భారత యుద్ధవీరులకు అంకితం చేస్తున్నానన్నారు. 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డు లో జరిగే ప్రారం భోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర పాల్గొంటారన్నారు. ఇంతటి అద్భుత అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనాయకుడు నారా లోకేష్ ఓటువేసి 3వసారి ఎమ్.ఎల్.ఎగా చేసిన నెల్లూరు రూరల్ నియో జకవర్గ ప్రజలకు, కష్టం చేసిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



మీడియాతో మాట్లాడుతోన్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -సైదాపురం :మండలంలోని దాడిశెట్టి పల్లి దళిత కాలనీలో మరమ్మత్తులకు గురైన చేతిపంపునకు ఎట్టకేలకు మరమ్మతులు చేశారు. ఇటీవల బోరుకు మరమ్మతులు చేయరూ అనే శీర్షికన ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు బుదవారం ఆ బోరుకు మరమ్మతులు చేశారు.దీనిపై డయాస్ సేవా సంస్థ వ్యవస్థాపకులు కోడూరు సుభాష్ చంద్రబోస్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



ఆక్రమణలను తొలగించండి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలన్నింటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కమిషనర్ వై.వో నందన్ సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17 వ డివిజన్ స్థానిక చిల్డ్రన్స్ పార్కు, అపోలో హాస్పిటల్ రోడ్డు పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి. నారాయణ సూచనల మేరకు నగరవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రోడ్డు ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని విస్తతంగా చేపట్టామని తెలిపారు. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'బుర్రా' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - లింగసముద్రం : నేడు కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పుట్టినరోజు వేడుకలకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం తొమ్మిది గంటలకు మండల కేంద్రమైన లింగస ముద్రంలోని వైసిపి కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరుగుతాయన్నారు. కేక్ కటింగ్ ఉంటుందని తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు.

కార్మికులకు అండగా ఉంటా..

ప్రజాశక్తి-కోవూరు

ఇనమడుగు మినీ ఆటోనగర్ కార్మిక సోదరులకు ప్రభుత్వం తరపున ఏ అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెంటర్లో ఇనుమడుగు సెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట ఏర్పాటు చేసుకున్న మిని ఆటోనగర్ నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెకానిక్ సోదరులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. లక్కీ డిప్ ద్వారా 65 మంది మెకానిక్, లేత్, వెల్డింగ్ తదితర ఆటో బేస్డ్ వృత్తులు చేసుకునే కార్మికులకు షాపులు కేటాయించారు. అనంతరం ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ 65 మంది కార్మిక సోదరులు తమ కష్టార్జితంతో నిర్మించుకున్న మిని ఆటోనగర్ భూమిపూజలో పాల్గొనడం చాలా సంతోషంగా వుందన్నారు. ఇనుమడుగు సెంటర్లో ఫోర్ లైన్ రోడ్డు విస్తరణ సందర్భంగా షాపులు కోల్పోయి నిరాశ్రయులైన నిరుత్సాహ పడకుండా అందరు కలిసి మిని ఆటోనగర్



ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి మొక్క అందజేస్తున్న దృశ్యం

నిర్మించుకుంటున్న కార్మిక సోదరులు సమిష్టి స్ఫూర్తిని అభినందించారు. ఇనుమడుగు చుట్టు పక్కల ప్రాంతాలలో రైతులకు సంబంధించిన ట్రాక్టర్ల రిపేర్లు, వ్యవసాయ సంబంధిత పరికరాల తయారీతో ఈ మినీ ఆటోనగర్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కోవూరు, విడవలూరు, కొడవలూరు మండల నాయకులు పార్టీల కతీతంగా ఇనమడుగు ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఇనుమడుగు ఆటోనగర్ అవసరాల కోసం అడిగిన వెంటనే ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఆటోనగర్ కార్మిక సోదరుల కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామి యిచ్చారు. ప్రభుత్వ నిధులతో ఆటోనగర్‌లో రోడ్లు, డ్రెయిన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇనుమడుగు సెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ఆధ్వర్యంలో కార్మికులందరూ ఐకమత్యంగా వుంటూ సమిష్టి కృషితో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ ఇఇ రమేష్ చౌదరి, తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపిడిఒ శ్రీహరి రెడ్డి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి నాయకులు జెట్టి మదన్ రెడ్డి, డిసిఎన్ శ్రీనివాసులు నాయుడు, యాకసిరి వెంకటరమణమ్మ, సూరిశెట్టి శ్రీనివాసులు, బిజెపి నాయకులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



'సేవియర్స్' ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : కావలికి చెందిన సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం కావలి రెడ్‌క్రాస్ సొసైటీ నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సేవియర్స్ బ్లడ్ వింగ్ పర్యవేక్షకులు నాగేంద్ర మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా రక్త నిధిలో రక్త నిలువలు తగ్గడంతో తాము స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ ఖలీల్ అహ్మద్ డాక్టర్ శ్రీధర్, ప్రముఖ ఆక్వా వ్యాపారవేత్త రమేష్ రెడ్డి, హాజరవ్వగా రెడ్‌క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు చైర్మన్ రవిప్రకాష్, వైస్ చైర్మన్ కే.నారప రెడ్డి, అరికట్ల మధుసూధనరావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, రోటరీ మొగల్‌సలీం, పాదర్తి నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవియర్స్ సభ్యులు ధీరజ్, మోక్షిత, త్రిష, ధాత్రి, మహిత, తనిష్క, శ్రేయ, కరిష్మా, భవాని, చరణ్, అక్కి, భార్గవ్ రేహాన్, మురళి, ఆదూరు మురళి, సుతేజ్, శశి, నాగేంద్ర, మణిదీప్, విగ్నేష్, ప్రణీత్ జయంత్, షణ్ముఖ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత



ప్రజాశక్తి-కావలి : రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ఎస్. ప్రసాద్ రావు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు 2024-25 సంవత్సరంలో జరిగిన ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలలో కావలి డివిజన్ స్థాయిలో 590పైన మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జి.జ్యోతి, జడ్.పి.హెచ్.ఎస్, వింజ మూరు 593మార్కులు బి.జోష్న 592,మార్కులు జడ్ పి హెచ్ ఎస్ సర్వాయపాలెం 3) కె.విసిశర్, భార్గవి 591మార్కులు జెడ్.పి.హెచ్.ఎస్ బ్రాహ్మణక్రాక వారితో పాటు 4)కావలి పురపాలక ఉన్నత పాఠ శాల 8వ వార్డ్ ని హెచ్. దివ్యాంజలి 589మార్కులు సాధించిన వారికి, ప్రభుత్వ పాఠశాలలో గణిత శాస్త్రములో వందశాతం సాధించిన వారు ఎం.దివ్య 8వ వార్డ్ కావలిక. జ్యోతి వింజమూరు కేపీ.హెచ్.భార్గవి బ్రాహ్మణక్రాక, వై.షాలీమ్ రాజు జలదంకి మరియు ప్రైవేట్ పాఠశాలలకు 14మంది 100శాతం సాధించిన వారికి ప్రోత్సాహకంగా విజేతలకు మెమెంటోలు, జీవ్ ఫైల్స్‌ను ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్యనిపుణులు డాక్టర్ చైతన్య ద్వారా కరతాళధ్వనుల మధ్య అందజేశారు. రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి.ఎస్. ప్రసాద్ రావు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా మాట్లాడుతూ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దివంగత రత్నమ్మ జ్ఞాపకార్ధంగా, విద్యార్థులు వారిలో నైపుణ్యత, జిజ్ఞాస, సృజనాత్మక శక్తి, ప్రతిభ, పెంపొందించడానికి, మంచి ఫలితాలు సాధించడానికి, ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తూ, బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని ఈ నేపథ్యంలో విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మంచి ఫలితాలు సాధిస్తే అదే రత్నమ్మకి మీరిచ్చే ఘన మైన నివాళిని తెలియజేశారు. గౌరవ అతిథులు, విశ్వశాంతి రమణయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు మొఘల్ శిరాజ్ బేగ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు, లెక్చరర్ చంద్రశేఖర్ రావు, హ్యాపీ సేవాసంస్థ సయ్యద్ ఫనీవాషా మాట్లాడారు.

'పిఎస్‌బి' హెల్త్‌కేర్ ప్రారంభం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని స్టార్క్ సిటీలో నూతన పిఎస్‌బి హెల్త్ కేర్ వైద్యశాలను డాక్టర్ పిఎస్‌బి శ్రీనివాసులు ఏర్పాటు చేశారు. బుధవారం డాక్టర్ పి.ఎస్.బి. శ్రీనివాసులు పిలుపుమేరకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నూతన పిఎస్‌బి హెల్త్ కేర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఆనం రామనారాయణ రెడ్డి గజమాలతో సన్మానించారు. అనంతరం ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, ఆసుపత్రి యాజమాన్యాన్ని సూచించారు. నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పులిమి శైలజారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పలువురు నాయకులు ఉన్నారు.

నేడు సర్టిఫికెట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 15వ తేదీన గురువారం ఉదయం 10:30 గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలో బ్యాంకు మేనేజర్ల సమక్షంలో దరఖాస్తుల పరిశీలన జరుగునని ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు. సబ్సిడీ రుణముల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి బ్యాంక్ ఆకౌంట్, ఆప్లై చేసిన దరఖాస్తు ఫారం, క్యాస్ట్ సర్టిఫికెట్, రేషన్ కార్డ్, తదితర ఒరిజినల్ సర్టిఫికెట్లతో బ్యాంకు మేనేజర్ సమక్షంలో గురువారం రోజు దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూకు తప్పనిసరిగా హాజరు కావాలని పత్రికా ముఖంగా తెలియజేశారు.

టిడిపి నాయకుడికి పరామర్శ



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం బేతనిపేట గ్రామానికి చెందిన టిడిపి యువత నాయకుడు గోపిపాతం సంజయ్ అనారోగ్యంతో నెల్లూరు ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందిన విషయం మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, ఎంపిటిసి దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలపడంతో బుధవారం వారి బేతనిపేటలోని వారి నివాసానికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు నాయకులు పార్టీకి ఒక కుటుంబం అని సంజయ్‌కు పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఆయనతో మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు మాలపాటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి లక్కాకుల మాధవరావు, జనసేన నాయకులు సిద్ధు, మహిళా నాయకురాలు అరుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సంగం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపిడిఒ షాలెట్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా యుద్ధంలో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్‌కు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలు శాఖల అధికారులు ఈ సమావేశానికి గైర్హాజరవడంతో సభ్యులు సమావేశంలో లేవనెత్తారు. గ్రామాలలో పలు సమస్యలపై సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని వారికి సూచించారు.

పంచాయతీరాజ్ ఎఇ బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు మండలం పంచాయతీ రాజ్ ఇన్‌ఛార్జి ఎఇగా మనోహర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన వింజమూరు టౌన్ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్గా బాధ్యతలు స్వీకరిస్తూ అదనపు బాధ్యతల కింద వరికుంటపాడు మండలం ఇన్‌ఛార్జ్ పంచాయతీరాజ్ ఎఇగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ ఎంపిడిఒ నాగూర్ వలికి జాయినింగ్ రిపోర్టును అందజేశారు.

డాక్టర్ 'పాదర్తి'కి సత్కారం



ప్రజాశక్తి-కావలి : జ్ఞాని జైల్‌సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డు పొందిన సందర్భంగా పాదర్తి నాగరాజును రెడ్‌క్రాస్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య ప్రముఖులు, సేవాసత్పరులు, అందరివాడు, అమరావతి జ్యోతి, ఇజం టీవీ రిపోర్టర్‌గా జర్నలిజంలో అతికొద్ది సమయంలో మంచిపేరు సంపాదించుకున్న నంది అవార్డు గ్రహీత, డాక్టర్ పాదర్తి నాగరాజుకి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఎపిజెయు ఆధ్వర్యంలో జ్ఞానీ జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డు పాదర్తి అందుకోవడం అభినందనీయమని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి పేర్కొన్నారు. రెడ్ క్రాస్ భవనంలో పాదర్తి నాగరాజును దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్ డి.రవిప్రకాష్, డాక్టర్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్, మొఘల్ సలీమ్ భేగ్, ఆరికట్ల మధుసూదన్, ఒరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల కేంద్రంలో పరిశీలన



ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని కుట్టు మిషన్ల కేంద్రాన్ని ఎంపిడిఒ నగేష్ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేసి మహిళలు నేర్చుకున్న జాకెట్లు పంజాబీ డ్రెస్సులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశలో ముందంజలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూసర్వేను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని రైతులు ప్రభుత్వం ప్రతిష్టమాకంగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమాన్ని సధ్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. అందులో భాగంగా వెంకటంపేట గ్రామంలో సర్వే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో రైతులు భూ సర్వే ప్రభుత్వం అమలు పరుస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని నల్లగొండ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారికి కళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఈ అక్షంతలను తలంబ్రాలను శ్రీవారు అమ్మవారిలపైన చల్లారు. ఉభయకర్తలుగా నంబూరు మనోజ్ - లతా దంపతులు హైదరాబాద్ శ్రీ అన్నపురెడ్డి మోహన్ రెడ్డి - సంధ్య దంపతులు నిర్వహించారు. కార్యనిర్వహులు ఎల్ సి కొండారెడ్డి ఇఒ పాలక మండల సభ్యులు భక్తులు ఏర్పాట్లును పరిశీలించారు.



కార్యాలయంలో లేని విద్యుత్ ఏఈ..

- ఫోన్ చేస్తే రైతులకు స్పందన కరువు..

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండల విద్యుత్ ఏఈ అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వకపోవడం, కార్యాలయానికి వెళితే అక్కడ లేకపోవడం కనీసం సెలవు కూడా పెట్టకుండా ప్రభుత్వం అందిస్తున్న టిఎ, డిఎ, హెచ్‌ఆర్‌లను దిగమింగుతూ ఆఫీస్‌కు రావాలేకపోవడం అందుబాటులో లేకుండా ఉండడంతో రైతాంగానికి తీవ్ర చిక్కులు వచ్చి పడ్డాయి. ఈ వేసవికాలంలో మోటార్ల కింద వ్యవసాయం సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే రైతులు ఎంతోమంది ఉన్నారు. విరువూరు ఎస్‌సి కాలనీలో ఇటీవల పిడుగుపాటుకు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో అప్పటి నుంచి రైతులు విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏఈని కలవడంలో విఫలమవుతున్నారు. అంతేకాకుండా మండలంలో బత్తాయి సాగు ఎక్కువగా ఉండడంతో వేసవికాలంతో నీటి ఎదుటి ఏర్పడినప్పటికీ వ్యవసాయం మోటార్ల ద్వారా పంటను బతికించుకుందాం అనుకుంటే పంటలు ఎండుముఖం పడుతున్నాయని కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయటం, తెగిన విజ్ఞప్తి గల స్థానంలో మరమ్మతులు చేయడం లాంటి పనులకు ఏఈ అసలు సహకరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఈ అధికారి సెలవులో అయినా వెళితే మరో అధికారికి ఇన్‌ఛార్జి అప్ప చెబుతారన్న ఆశ రైతుల్లో ఉంది. సెలవు పెట్టక అందుబాటులో కాలం వెళ్లదీస్తూ రైతులను చిక్కుల్లో నెట్టేస్తున్నాడని ఉన్నత అధికారులు రైతుల బాధ ఆలకించి అధికారిని అందుబాటులో ఉండేలా పనులు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

ప్రయాణికుల కోసం మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి-కావలి



కావలి ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని డిపో మేనేజర్ రాఘురాం శ్రీనివాసులు తెలిపారు. బస్టాండ్ పరిశుభ్రత కోసం చెత్తబుట్టలను ఏర్పాటు చేయడంతోపాటు, ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా శుభ్రం చేయిస్తున్నామన్నారు. తరచూ జరుగుతున్న సెల్ ఫోన్, జేబు దొంగతనాలను నివారించడానికి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు, వేసవి కారణంగా వడదెబ్బ నివారించడానికి తగుసూచనలు మైక్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. పాత మరుగుదొడ్లకు రిపేర్ చేయించి, రంగులు వేయించడంతో పాటు నూతనంగా మూత్రశాల నిర్మాణం ప్రారంభించామన్నారు. బస్టాండ్, బస్సులలో క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశామని, వాటిద్వారా ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చన్నారు. ప్రతిరోజూ మెకానికల్ సిబ్బంది, సూపర్‌వైజర్లతో కలసి టెస్ట్ డ్రైవ్ చేసి, బస్సు కండిషన్ మెరుగు పరుస్తున్నామని వివరించారు. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొని తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

కావలి కాలువకు సాగునీరు విడుదల

ప్రజాశక్తి-సంగం

సంగం హెడ్ రెగ్యులేటర్ నుండి కావలి కాలువకు కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సాగునీటిని విడుదల చేశారు. ఎంఎల్ఎలకు స్థానిక టిడిపి నాయకులు, ఇరిగేషన్ అధికారులు ఘన స్వాగతం పలికారు. రెగ్యులేటర్ వద్ద గంగమ్మకి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ 8.7 టిఎంసిల నీటిని కావలి కాలువకు కేటాయించారన్నారు. సోమశిల డ్యామ్ పుట్టిన తర్వాత మొట్ట మొదటి సారి అధికారులతో మేము సాగునీరు ఇస్తాం రైతులు పంటలు వేసుకోండి అని చెప్పడానికి కారణం సిఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మెట్ట ప్రాంతానికి రెండో కాలువకు నీరు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. రైతులకు పుష్కలంగా నీరు ఇచ్చేదానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని.. రైతులు నీటిని సద్వినియోగం చేసుకుని అధికంగా పంటలు పండించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో ఇరిగేషన్‌కు ఒక్క రూపాయి ఖర్చు పెట్టిన పాపాన పోలేదని విమర్శించారు. ఉదయగిరి, కావలి నియోజకవర్గ ప్రజలకు తెలుసు గత ఐదేళ్లలో ఏమి జరిగిందో అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి



నీరువిడుదల చేస్తున్న కావలి, ఉదయగిరి ఎంఎల్ఎలు

వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు నాయుడు సోమశిల ను సందర్శించారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి నీటి విలువ తెలుసు కాబట్టి సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించిందన్నారు. ఇద్దరు ఎంఎల్ఎలము కూడా రైతు కుటుంబాల నుండి వచ్చామని కాబట్టి కాలువలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. 70 వేల ఎకరాల రైతుల ముఖాలలో ఆనందం చూస్తామన్నారు. సోమశిల ఉత్తర కాలువ, హై లెవెల్ కెనాల్, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తయితే ఉదయగిరి నియోజకవర్గం అంతా సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ఉదయగిరి, కావలి, కందుకూరు నియోజకవర్గాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు సిఎం చంద్రబాబు నాయుడు సహకారంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కష్టి చేస్తున్నారన్నారు. సోమశిల ఎస్ఇ రమణారెడ్డి, టిడిపి నాయకులు, సాగునీటి సంఘం అధ్యక్షులు, రైతులున్నారు.



వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు : శారీరక రుగ్మతలకు గురికాకుండా ఉండడానికి వ్యాయామం చాలా అవసరమని స్థానిక గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ గ్రంథ బాండగారి నారాయణ రావు సూచించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన తరగతుల 17వ రోజు హాజరైన విద్యార్థులకు నీతికథలు వినడం, చదవడంపై అవగాహన కల్పించారు. తదుపరి తెలుగు పొడుపు కథలు గురించి వివరణత్మాకంగా నల్లబోర్డుపై వివరించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. అనంతరం క్యారెమ్స్, స్నేక్, లాడర్ లాంటి ఇండోర్ గేమ్స్, వ్యాయామాలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

లబ్ధిదారుల కోసం గ్రామసభ

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని దామవరంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కోసం రెవెన్యూ అధికారులు భూ సేకరణ కింద 1379 ఎకరాలు సేకరించారు. వీటిలో చాలావరకు పరిహారం అందించగా, కొంతమేరకు కోర్టులో కేసుల నడుస్తుండగా, మిగిలిన కె.కె.గుంట గ్రామ సర్వే నెంబర్ 334, 335లకు సంబంధించి 85 ఎకరాలకు గాను, 65మంది లబ్ధిదారుల కోసం కొత్తపల్లి కౌరుగుంట సచివాలయంలో గ్రామసభను బుధవారం తహశీల్దార్ పి.కృష్ణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబరు 334, 335లో సుమారు 85 ఎకరాలు, 65 మంది లబ్ధిదారుల వారసుల ఎంపికకు సంబంధించిన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామ సభకు లబ్ధిదారులకు సంబంధించి సుమారు 110 మంది వారసులు హాజరయ్యారని తెలిపారు. అసలైన వారసులను గుర్తించేందుకు విఆర్ఒ, విలేజ్ సర్వేరు, విఆర్ఎలతో మొత్తం ఐదు టీములను ఏర్పాటు చేశామన్నారు. సదరు టీమ్‌లు డిప్యూటీ తహశీల్దారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో నివేదికలను అందజేస్తారని తెలిపారు. లబ్ధిదారులకు సంబంధించి ఫ్యామిలీ మెంబర్, డెత్ సర్టిఫికెట్, ఆధార్, బ్యాంకు పాసుబుక్ వంటి ఆధారాలను 20వ తేదీ లోపు అందించాలని సూచించామని, వాటిని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గాని లేదా కెకెగుంట సచివాలయంలో గానీ అందించాలని కోరారు. వారు ఇచ్చిన ఆధారాలను బట్టి అసలైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని వారు తెలిపారు. గుర్తించిన లబ్ధిదారుల జాబితాను సచివాలయంలో ప్రచురించడం జరుగుతుందన్నారు. అయితే ఇదే అదునుగా చూసుకొని కొందరు మధ్యవర్తులు దళారులు కలిసి రెవెన్యూ అధికారుల పేర్లు చెప్పుకొని డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఎవరికి కూడా ధనం చెల్లించాల్సిన అవసరం లేదని, లబ్ధిదారుల దగ్గర సరైన ఆధారాలుంటే వారికి నష్టపరిహారం



అందిస్తామని, ఎవరి మాటలు విని మోసపోవద్దని, ఎవరన్నా ఇటువంటి ప్రయత్నాలు చేస్తే తమ దృష్టికి తీసుకొస్తే తగువిధంగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, విఆర్ఒలు బాలనాగమ్మ, వేణు, విఆర్ఎలు, గ్రామనాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యానాది రైతుల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి-కావలి

కావలి డివిజన్ అల్లూరు మండలంలో పురిణి చెరువులో యానాది రైతులను తొలగించడం అన్యాయం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బుధవారం ఆర్‌డిఒ కార్యాలయం ముందు దళిత సంఘర్షణ సమితి, యానాది సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ అల్లూరు మండలం పురిణి చెరువులో ఆక్రమణ దారులలో పెద్దపెద్ద రైతులను తొలగించకుండా ఎకరా, అరెకరా ఉన్న యానాది రైతులను తొలగించడం చాలా అన్యాయమన్నారు. పురిణి చెరువును ఆక్రమించుకొన్న పెద్ద పెద్దరైతులను తొలగించలేదన్నారు. పెద్దపెద్ద రైతులను వదిలేసి, యానాదులకు సంబంధించిన భూముల కట్టలు తొలగించేసి, చెరువులో కలిపివేశారన్నారు. తొలగించేటప్పుడు ఇరిగేషన్ అధికారులు చెరువులో ఆక్రమించిన రైతులందరిని తొలగించకుండా కేవలం యానాదుల నుమాత్రమే తొలగించి వీరి కడుపు కొట్టారని



ఆర్‌డిఓఆ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న దృశ్యం

తెలిపారు. యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ మాట్లాడుతూ యానాదుల మీదే కక్ష కట్టడం అన్యాయమన్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. చౌటూరి భాస్కర్, చౌటూరి ప్రసాద్, కత్తి పద్మ, గ్రామస్తులు అనేకమంది పాల్గొన్నారు.



బుజ్జిరెడ్డికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణ యువత నాయకులు ఆనం ప్రధాన అనుచరుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి ఇటీవల స్వల్ప అనారోగ్యంతో చికిత్స పొందిన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బుజ్జిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయనవెంట టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గ అధికారి ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బ నాయుడు, పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నిత్యం ట్రాఫిక్ అంతరాయం..

- పరిష్కారం ఎన్నడో అని ప్రజల ఆవేదన

ప్రజాశక్తి - ఉదయగిరి



స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్, మెయిన్ బజార్‌లో రోజు రోజుకూ ట్రాఫిక్ అంతరాయం సమస్యలతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో ఈ సమస్య మరింతగా జటిలమవుతుందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల దుకాణాలు ఎదుట ఉన్న రోడ్డును ద్విచక్రాలు తదితర వాహనాలు ఆక్రమించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాహనదారు వాపోతున్నారు. ప్రజలకు మూగజీవాలకు అంతరాయం కలగకుండా స్వేచ్ఛగా వాహనాలను తిప్పుకోలేకపోతు న్నామని ఆర్‌టిసి సిబ్బంది చెప్పుకోలేని మనోవేదనతో ఆవేదన చెందుతున్నారు. రెండు వాహనాలు వస్తే ప్రజలు కానీ ద్విచక్ర వాహనదారులు వాటికి దాటాలంటే ప్రాణాన్ని గుప్పెట్లో పెట్టుకొని దాటాల్సి వస్తుందన్నారు. బస్టాండ్ సెంటర్లో ప్రయాణికులు విద్యార్థులు గమ్య స్థలానికి చేరాలన్న వేచి ఉండేందుకు ఖాళీ స్థలం లేదని వారు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి దుస్థితి ఎదురవుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బస్టాండ్ సెంటర్ రోడ్డు వైపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు వాహనదారులకు పాదాచారులకు ఇబ్బందులు కలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : NELLORE

G.O.P.No. 231 / 2025

(In the matter of the Estate of the minors **(1) Gali Risheel Vijay Kumar,** S/o Late **Gali Prakash Vignan Kumar,** aged about 17 years and **(2) Gali Prakash Mahith @ Maahith Kumar,** S/o Late **Gali Prakash Vignan Kumar,** aged about 14 years, R/o D.No.37-104/3, Sree Colony Neredmet X Roads, Medchal, Malkajgiri, Telangana State)

(Permission to Sell The Property of the Minors)

Allu Babitha@Gali Bhbitha, W/o Late **Gali Prakash Vignan Kumar,** Hindu, aged about 46 years, R/o D.No.37-104/3, Sree Colony, Neredmet X Roads, Medchal, Malkajgiri, State of Telangana. - Petitioner

Vs

NIL - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరుకు కుమారులైన **గాలి రిషీల్ విజయ్ కుమార్** మరియు **గాలి ప్రకాష్ మహిత్** అలియాస్ **మాహిత్ కుమార్** మైనర్లు అయినందున, మైనర్లకు తమ తండ్రిగారైన **గాలి ప్రకాష్ విజ్ఞాన్ కుమార్** తదనంతరం వారసత్వరీత్యా సంక్ర మించిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో 2/3 భాగమును మైనర్లు తరపున ఇతరులకు విక్రయించి వచ్చిన మొత్తములను కోర్టు వారు నిర్ణయించిన ఏదైనా జాతీయ బ్యాంక్‌లో మైనర్లు పేరిట డిపాజిట్ చేయుటకు పర్మిషన్ కోరుతూ మైనర్లుకు తల్లి/ గార్డియన్ అయిన **అల్లు బబిత** అలియాస్ **గాలి బబిత** (పిటిషనరు) పై తెలిపిన కోర్టులో **G.O.P.No. 231/2025** ను దాఖలు చేసి యున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే18-06-2025**దిన **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

SPSR Nellore Registration District, Stone housepet Sub-Registration, Nellore Municipal Corporation, East Land in Nellore Bit-2 Village - Patta No.179, Sy.No.408/2, an extent of Ac.2.33 1/2 cents ; Patta No.45, Sy.No.427, out of an extent of Ac.4.44 cents an extent of Ac.0.85 cents; out of total extent of Ac.3.18 1/2 cents an extent of Ac.1.25 cents and in that an extent of Ac.0.31 1/2 cents land laid out into house plots vide layout plan, Plot No.13, Ward No.01, N.C. Balaiah Nagar, area, Near D.No.215, house site an extent of 26 ankanams 25 sq.feet or 176.236 sq.meters wherein RCC building constructed therein an extent of 12 ankanams or 864 sq.feet and **Bounded by:- East :** 20 feet wide layout road, this direction measurement 30'-00", **South :** Plot No.14, this direction measurement 63'-03", **West :** 20 feet wide layout road, this direction measurement 30'-00", **North :** Plot No.12, this direction measurement 63'-03" Within these boun daries house site an extent of 26 ankanams 25 sq.feet or 176.236 sq. meters wherein RCC building constructed therein an extent of 12 ankanams or 864 sq.feet and with all easement rights.

ఈదూరు భాస్కరయ్య, ఎం.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94402 02889**

కావలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఏ. 278/22
ఓ.ఎస్. 180/22

ఏదిరీలు :
గుంజి తిరుపతమ్మ – పిటిషనర్ / వాది
వర్సెస్
తుమ్మల సాంబయ్య,
మరియు ఇతరులు – రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
ఆర్1) **తుమ్మల సాంబయ్య,** తండ్రి **సుబ్రహ్మణ్యం,**
కృష్ణారెడ్డి పాలెం గ్రామం, కలిగిరి మండలం,
నెల్లూరు జిల్లా. అనువారికి,

పై నెం.దావాలో పిటిషనర్/ వాది షెడ్యూలు ఆస్తిని ఇతరులకు అమ్మకూడదని కోరి, ఇంజక్షన్ పొంది ఉన్నారు. కావున మీకు నోటీసు నిమిత్తం **తే16-05-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై, నీకు గల అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేనియెడల నీపరోక్షమున ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేదీ : 16-05-2025

ఇట్లు,
పువ్వాడ ప్రసాద్
పిటిషనర్ తరుపున న్యాయవాది, కావలి.
సెల్: **9440334204.**

కావలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 180/22

ఏదిరీలు :
గుంజి తిరుపతమ్మ - వాది
వర్సెస్
తుమ్మల సాంబయ్య
మరియు ఇతరులు - ప్రతివాదులు

టు,
డి1)**తుమ్మల సాంబయ్య,** తండ్రి **సుబ్రహ్మణ్యం,**
కృష్ణారెడ్డి పాలెం గ్రామం, కలిగిరి మండలం,
నెల్లూరు జిల్లా. అనువారికి,

పై నెం. దావాలో పిటిషనర్/ వాది ఇంజక్షన్ దాఖలు చేసి ఉన్నందునమీకు నోటీసు నిమిత్తం **తే16-05-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై,నీకు గల అభ్యంతరములు తెలుపుకొన వలెను.లేనియెడల నీపరోక్షమున ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేదీ :16-05-2025

ఇట్లు,
పువ్వాడ ప్రసాద్,
పిటిషనర్ తరుపున న్యాయవాది, కావలి.
సెల్: **9440334204.**